# చక్కని తల్లికి చాంగు బళా తన

అన్నమాచార్య

చక్కని తల్లికి చాంగు బళా తన ।
చక్కెర మోవికి చాంగు బళా ॥

కులికేటి మురిపెపు గుమ్మరింపు దన ।
సళుపు జూపులకు చాంగు బళా ।
పలుకుల సొంపుల బతితో కసరేడి ।
చలముల యలుకకు చాంగు బళా ॥

కిన్నెరతో బతి కెలన నిలుచు దన ।
చన్ను మెరుగులకు చాంగు బళా ।
ఉన్నతి బతిపై నొరగి నిలుచు దన ।
సన్నపు నడిమికి చాంగు బళా ॥

జందెపు ముత్యపు సరుల హారముల ।
చందన గంధికి చాంగు బళా ।
విందై వేంకటవిభు బెనచిన తన ।
సంది దండలకు చాంగు బళా ॥